Regd. No. H. NL 18.

50th Year of Publication     స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 6-7-1979

జిరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు, డిగ్రీలు
ప్రాంసరీనోట్లు, రైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50     సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి     సంచిక 26

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662253

# శ్రీనివాసులురెడ్డి సంజీవరెడ్డిగార్లకు సంజాయిషీ నోటీసులు





పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు మీపైన ఎందుకు చర్య తీసుకోకూడదో తెల్పవలసిందిగా కోరుతూ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డి గారలకు సంజాయిషీ నోటీసులు ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

వీళ్ళిద్దరికే కాక అసమ్మతివర్గం నాయకులలో ఒకరు, శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ కె. కేశవరావు; మాజీ మంత్రులు శ్రీ టి. వి. సుధాకరరావు, శ్రీ కె. వి. నరసప్ప వగైరా మరికొంతమందికికూడా సంజాయిషీ నోటీసులు జారీ కానున్నట్లు తెలుస్తున్నది.

శాసన సభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడం; అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టి పార్టీపై ఖరికివ్యతిరేకంగా ఓటు చేయడం; తుఫానుసందర్భంలో అఖిలపక్ష సంఘంలోచేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించడం వగైరా ఆరోపణలు శ్రీ శ్రీనివాసులురెడ్డి మీద చేయబడినట్లు కూడా తెలుస్తున్నది. అఖిలపక్ష ఉద్యమాలలో లీనంకావడం, ఆక్షేపణీయంగా ఉపన్యాసాలు చేయడం సంజీవరెడ్డిగారి మీద ఆరోపణలుగా తెలుస్తున్నది.

పత్రికల్లోవ్యాసాలు నివ్యాం తూర్పారబట్టడం కేశవరావుమీద ప్రధాన ఆరోపణలుగా వున్నట్లుంది. 'విప్' జారీచేసినా సభలో హాజరుకాకపోవడం వగైరాలు సుధాకరరావు, నరసప్పగార్లమీద ఆరోపణలుగా వుండవచ్చును.

—రెండువారాలక్రితం మేము చేసిన ఊహాగానం నిజమయ్యేట్లుంది. శ్రీనివాసులురెడ్డి, సంజీవరెడ్డిగారలు పార్టీనుండి బహిష్కరింపబడతారా అని మేము

—తరువాయి 7 వ పేజీలో

రైతులకు - జిప్సమ్

చవుడుభూముల పునరుద్ధరణకు,
వేరుశెనగపైరు పోషణకు

జిప్సమ్

పాత గోతం సంచులలోకాని, విడిగాగాని
రైతులు కోరినట్లు సరఫరా చేయగలము.

ఆయా పైర్లకు తగిన మోతాదులు, వాడు పద్ధతి
మొదలగు వివరములుకూడా తెల్పగలము.

FIRST IN THE FIELD

ఇ. ఐ. డి. ప్యారీ
(ఇండియా) లిమిటెడ్
C/o. అరిగెలసుబ్బరామయ్య
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
Phone : 808

B. Ed.,

కోర్సులు ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.
గుర్తింపు పొందిన యూనివర్శిటీచే B. Ed., Degree ఇవ్వబడును.

★ మొత్తం సీట్లు : 100
★ అర్హత : గుర్తింపు పొందిన ఏ యూనివర్శిటీ
B. A., B. Sc., B. Com., అయిననూ,
★ వయస్సు పరిమితిలేదు
★ పరీక్షలు : ఏప్రెల్ 1980
★ అడ్మిషన్ల ఆఖరుతేది : 20-7-1979

వివరములకు : వ్యక్తిగతముగాగాని, రూ. 3-00 లు ఎం. ఓ. ద్వారాగాని తెల్పుకొనవచ్చును.

విజయా
ట్యుటోరియల్ కాలేజి
గూడూరు (నెల్లూరుజిల్లా)

# నెల్లూరు పత్రికారంగానికి ఆద్యుడు
# దంపూరి నరసయ్య
## —మరికొన్ని జీవిత చరిత్ర శకలాలు

గోపాలకృష్ణ

నెల్లూరు పత్రికల షష్ట్యబ్దపూర్తి సందర్భంగా ఒంగోలు వెంకటరంగయ్య గారు 'జమీన్‌రైతు' పత్రిక (1933 ఏప్రిల్ 20 తేది సంచిక) లో రాసిన 'నెల్లూరు పత్రికల చరిత్ర' అనే వ్యాసమే ఈ నాటికి ప్రామాణికాధారం. అందులో ఆయన తొలి నెల్లూరు పత్రిక 'నెల్లూరు పయొనీర్' (Nellore Pioneer) అని; అది 'గత శతాబ్దపు టడుపదియవ దశకాంతమున' వెలువడిందని; దంపూరి నరసయ్య, నంబెరు మాశయ్య అనే ఇద్దరు కలెక్టరాఫీసు ఉద్యోగులు ఆ పత్రికను ప్రారంభించారని రాశారు. అంటే 'నెల్లూరు పయొనీర్' 1868 ప్రాంతంలో వెలువడి వుండవచ్చు నన్నమాట. అప్పట్లో ఆ పత్రికకు ఏమంత ఆదరణ లభించనందువల్ల కాబోలు, సంవత్సరం తిరక్కముందే అది మూసి పోయింది.

ఈ ఇద్దరు సంపాదకులను గూర్చి వెంకటరంగయ్యగారిచ్చిన వివరాలివి— నంబెరు మాశయ్య సబ్ మేజిస్ట్రేట్ గా ఉండేవారట. దంపూరి నరసయ్యకు వార్తా పత్రికా ప్రచారముగ్గురాలతో సంపాదనలు ఉన్నదంటారు వెంకటరంగయ్య గారు. నరసయ్య పుట్టి పెరిగింది మద్రాసులోనని; ఆయన తన చిన్నతనంలోనే మద్రాసులో 'నేటివ్ అడ్వొకేట్' అనే ఆంగ్లపత్రిక నడిపారని; కొంతకాలం తర్వాత వెంకటగిరికి చేరి రాజగోపాలకృష్ణయాచేంద్రకు ఇంగ్లీషు ట్యూటర్ గా ఉంటూవచ్చారని; ఆటుతర్వాత "కలెక్టరుగారు వీరి విద్యా కుశలతకు మెచ్చి కలెక్టరు ఆఫీసులో (టాన్స్‌లేటరు) ద్విభాషిగా చేర్చుకొని రి"ని; ఆటుతర్వాత స్కూళ్ళ డిప్యూటీ ఇన్స్‌పెక్టరయ్యారని, అదీ ఇష్టంలేకపోవడం వల్ల తిరిగి మద్రాసుచేరి 1881 ప్రాంతాలలో 'పీపుల్స్ ఫ్రెండ్' (People's Friend) అనే ఇంగ్లీషు వారపత్రిక నారంభించి దాదాపు పదిహేడేళ్ళ కీర్తి వరిదంగా నిర్వహించారని వెంకటరం

—కొరవ 10 వ పేజీలో

# గ్రంథ సమీక్ష
## సి. పి. బ్రౌన్ స్వీయ చరిత్ర

[Literary Autobiography of C. P. Brown (1798 — 1884) Editor: Bangorey, Sri Venkateswara University, Tirupati Price Rs: 30]

బ్రౌన్ పేరు హాలంతంగా వాడుతున్నందుకు కోప్పడుతారా కళాప్రపూర్ణ విదుదవోలు వేంకటరావుగారు! పడిపి!

అలక్సుందరుడు (అలెగ్జాండర్) దిమిత్రుడు (డెమెట్రియస్) నీలి (నైల్)—యిలా అన్యదేశపదాలను అత్రమంగా విస్తృతంచేసి సొంతపరుచుకు సంతోషించే వాళ్ళం. ఇప్పుడు అలాగే మనకు 'యవనుడు' (అయోనియన్సు), 'యవనక' 'పంటశబ్దాలు' వచ్చిచేరి దాన వెనకటి రోజుల్లో సంపన్నమైంది. తెలుగులో అన్యదేశ్యాల గురించి ధ్వనిశాస్త్ర పరిపరా పరిశోధనలు జరుగుతున్నాయికూడా. కాని, ఇలాంటి దాష- 'బటాలియన్ఆఫ్ ది ఈస్ట్' ను విస్మృత పరచకడ మెందుకని పాతపండితులు వొప్పుకోడం సహజమే గనక, యిలాంటి చిన్న విషయాల్లో పేచీలక్కర్లేదు.

బంగోరె కంటె ముందు తెలుగులో బ్రౌన్ ప్రస్తావనే లేదని బంగోరె కూడా అనడు, అన్నా, అది తప్పు. వీరేశలింగం విస్మరించి వుండవచ్చు గురజాడ స్మరించారు, స్మరించడమేగాదు, వాళ్ళవాళ్లను ఒప్పించి. టీకాటిప్పణీ వివ... లేకుండా వున్నవి వున్నట్లుగా, రాజాదర్ల కథలు, Wars of the Rajahs ప్రకటింపజేశారు. అంతేగాదు, తాను తలపెట్టిన వచ్యసాహిత్యోద్యమానికి ముఖ్యంగా గేయ ప్రక్రియకు, బ్రౌన్ ... తోడ్పాటవచ్చునని గ్రహించారు ... [illegible] ... బంగోరె గురించవలసి ... కారుంటే. బ్రౌను తెలుగులో ... గ్రహణమే పట్టింది దాన్ని విడిపించి, బ్రౌనును మళ్ళీ తెలుగువారి కళ్ళముందుకు నిండుగా తెచ్చి నిలిపిన విశిష్టత మాత్రం బంగోరెదే.

దీనికోసం ఎంత ప్రయాస పడవలసి వుంటుందో పరిశోధన సాగించే ఏకాగ్ర చిత్తులకే తెలుసు. కీర్తి శేషుప్పుడే ... మనీ ఇతర సందర్భాల్లో బంగోరె స్వయంగా చెప్పుకున్నాడంటే, అది ప్రోత్సాహకరమైన మాత్రమేనని భావించడం, అంత కృషినీ తోసివెయ్యడమే. ఇంతకంటె కృతఘ్నత వుండదు.

సాహిత్యపరమైన బ్రౌన్ స్వీయచరిత్ర యీ పుస్తకంలో 25వ పుట నుంచి 88 వరకు మాత్రమే ఉంది. అదనం విషయం 89వ పుట నుంచి 81 వరకు మట్టుకే ఈ యాభై మ్యేడు పుటలే అమ్మేసి చేతుల కడుక్కొని 'అమ్మయ్య!' అనుకోవచ్చుండ వచ్చు. బ్రౌన్ వీలునామా (83, 24 పుటలు) మరణానంతర ప్రకటనలు (89—106 పుటలు). వీటిని సేకరించడం లటుంచి, బంగోరె ముద్ర నిజంగా ఎక్కడ వున్నదని చూస్తే, వివరణలు [107—137 పుటలు]. గ్రంథంలో ఎదురయ్యే వ్యక్తుల పరిచయాలు [138—152 పుటలు] ఇదిగో ఇక్కడుంది బంగోరె మార్కు పరిశోధన అని నిశ్చితంగా జవాబు వస్తుంది. ఒక్కొక్క కష్టసాధ్యమైనదల్లా ఈ భాగమే. దానికి ఎన్ని తిప్పలు పడాలో కాగితాల దుమ్ములో పాతవ్రాతలకంప ('షమ్మెకం' ... ఆధి) లో ఎంత సాయం ఎంత శ్రమ హెచ్చింపాలో తెలుసుకుంటేనే భయం.

శ్రీము విషయాన్ని కూడా తోసేసి చూద్దాం. ఎందుకంటే, మనకు కావలసింది శ్రీమే ఫలితమే ఇతరుల శ్రమతో మన కేలా మరొకరి కష్టం మనకు పట్టదు. కష్టఫల ... మాత్రం ... గుణగ్రహణ, ఆధిక్యతా ప్రయత్న...ఎవరికి వారే ముందుకు వస్తారు. అల్పాంగాలను అనల్ప మహాలోక వ్యవహారాలన్నట్లు ముందుకు తెస్తారు. వీటినీ ఆలోచిద్దాం.

—కొరవ 8 వ పేజీలో




# కృష్ణుడు కుచేలుడు ఒకరేనా? శోభన్ రెండూ వేస్తాడట!

కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో, వరుణ్ ఇంటర్నేషనల్‌వారు 'కృష్ణకుచేల' నిర్మించబోతున్నారట అంతవరకే అయితే అందులో పెద్దగా చెప్పుకో దగిన వార్తా విశేషమేమీలేదు. కానీ, ఆ చిత్రంలో శోభన్‌బాబు కృష్ణుడుగాను, కుచేలుడుగాను ద్విపాత్రాభినయం చేయబోతున్నారన్నదే అసలైన వార్త. శోభన్ బాబు ద్విపాత్రాభినయం చేయడం కొత్తేమీ కాదు. లోగడ 'రాసిలాడుగారమ్మాయి' వగైరా చిత్రాలలోయువకుడుగాను, వృద్ధుడుగాను సమప్రతిభతో (అంటే రెండూ ఒకే రకంగా ఆడిగాడు అర్థం) నటించాడు. ఇప్పుడు కృష్ణుడు, కుచేలుడు పాత్రలను కూడా ఆయన సమాన నైపుణ్యంతో నిర్వహించగలడనడంలో సంశయించాల్సిందేమీలేదు.

ఎటొచ్చీ, అసలు కృష్ణుడు, కుచేలుడు పాత్రలను ఒకేనటుడు ధరించడమేమిటా అన్నదే ఇక్కడ వివాదాంశం. ఒక వ్యక్తి రెండో మూడో పాత్రలు ధరిస్తున్నాడంటే అందులో ఏదో విశేషం ఉండితీరాలి. ధరించకూడదనికాదు కథలో అవసరమైతే తప్పక ధరించాల్సిందే. లోగడ 'కార్బన్ కాపీస్' గ్రిగరీపెక్ నాలుగు, కమల సోదరుడుగా నటించారు. 'అపూర్వ సహోదరగళ్' అనే తమిళచిత్రంలో ఎం. కె. రాధా కూడా కవలసోదరుల పాత్రలు ధరించారు. ఆ తర్వాతే అదేమూసలో తెలుగుచిత్రాలు చాలా వచ్చాయి.

పోతే, సింబాలిక్‌గా కూడా ఒకేవ్యక్తి చేత రెండుమూడు పాత్రలు వేయించాల్సిన అవసరం ఒకతరహా చిత్రాల్లో రావచ్చు. అయితే అటువంటి చిత్రాలు వచ్చే ప్రమాదం తెలుగులో లేదుగనుక దాన్నిగూర్చి చర్చ అనవసరం.

సినిమా

ఇవన్నీ కాకుండా, కథలో ఇటువంటి అవసరం, ప్రాధాన్యం ఏమీలేకుండానే, ఒకేనటుడు ఏకమ్మున రెండుమూడు.... ఇంకా మాట్లాడితే ఐదుపాత్రలుకూడా ధరించేస్తున్నారు. ఇటీవల 'విరాటపర్వం'లో చూశాముకదా! రేపు 'కృష్ణకుచేల' చూడబోతున్నాం.

కృష్ణుడు, కుచేలుడు బాల్యమిత్రులు. కృష్ణుడంటే కుచేలుడికి భక్తి: కుచేలుడంటే కృష్ణుడికి ప్రేమ. అంతకుమించి, వారిద్దరికి శారీరకంగా ఒకే పోలికలున్నాయని పోతన ఎక్కడా చెప్పలేదు. మరి ఒకేవ్యక్తి ఆ రెండుపాత్రలూ ధరించడంలోని ఔచిత్యమేమిటి? మనిషిని పోలిన మనిషి, కతకు కంకర్యాని పోలిన కంఠధ్వని సుందరీ సృష్టిలో అంటారు. మరి ముమ్మూర్తులా ఒకేపోలిక కల్గిన కృష్ణుడు కుచేలుడు ఎక్కడనుంచి వచ్చారు?

కథకంటే, కథలోని పాత్రలకంటే, వాటిలోని ఔచిత్యంకంటే నటుడి వ్యక్తిగత ప్రాధాన్యం ఎక్కువ కావడంవల్ల ఇటువంటి కుక్కమూతి పిందెలు పుడుతున్నాయి. అంతకంటే ఈ ద్విపాత్రాభినయాలకు పంచపాత్రాభినయాలకు అర్థం పర్థం లేదు.

## శ్రీరామబంటు

రవిచిత్ర ఫిలింస్‌వారి కొత్త చిత్రం శ్రీరామబంటు పుత్తూరు పరిసరాలలో షూటింగు పూర్తిచేసుకొంది. తర్వాత రీరికార్డింగ్, డబ్బింగ్ వగైరా వగైరా కార్యక్రమాలుకూడా ముగించుకొని ఈ నెలాఖరుకు విడుదలకు సిద్ధమవుతుందట! ఐ. వి. మూర్తి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో 'రామబంటు' (కోతి) ముఖ్య పాత్రధారి. చిరంజీవి, రాజబాబు, ప్రభాకరరెడ్డి, అనిత, గీత, జయమాలిని తదితరులు నటులు.

## సమాజానికి సవాల్

దర్శకుడు ఎస్. వి. రాజకృష్ణతో ఒక కొత్త తరహా చిత్రం ప్రారంభించారు దీనిపేరు సమాజానికి సవాల్. ఈచిత్రంలో జయప్రద కథానాయిక. చక్రపాణి, నూతన తదితరులు నటిస్తున్నారు, కె. వి. మహదేవన్ సంగీతం నిర్వహిస్తున్నారు.

—కొరవ 10 వ పేజీలో

పాతవాసన వదని
కొత్త ప్రేమాయణం

# ఇంటింటిరామాయణం

రామాయణానికి భారతీయులకు విడదీయరాని బంధం. అది మన దృష్టిలో మత గ్రంథమో, మరొకటోకాదు. రామాయణం భారతీయుల జీవిత గ్రంథం నిత్యజీవితంలో మనకు తరచు రామాయణం గుర్తుకు వస్తుంది. అంటే, ఇప్పటికీ దాని లోని పాత్రలకు,మన జీవితాలకు అన్వయం వుండడం లేదన్నమాట. ఈ దృష్టితో, పేరుపెట్టి తీసిన సినిమా 'ఇంటింటి రామాయణం.' అయితే పేరుతప్ప, ఆ కథలో రామాయణం పోలికలేవీ లేవు. అదలుంచండి.

విజయ ఒకలక్షాధికారి ముద్దులకూతురు. ఒకసారి ఆటల పోటీలకువెళ్ళి, అక్కడ జయకృష్ణ అనే టెన్నిస్ క్రీడాకారుడిపైన మోజుపడుతుంది. తర్వాత ఆ మోజు కాస్త మోహమై చివరికి పెళ్ళికి దారి తీస్తుంది. విజయ తండ్రికి ఈ ప్రేమలు పాలపొంగులని నమ్మకం. అందువల్ల ఈ పెళ్ళికి సమ్మతించడు. అయితే విజయ తండ్రిని బలవంతపెట్టి, మెడలువంచి మూడుముళ్ళు వేయించుకొంటుంది. అయితే వారి కాపురం మూడు పువ్వులు, ఆరునవ్వులు కావల్సిందిపోయి, మూడు తగువులు ఆరు పేచీలతో రసాభాసం అవుతుంది. జయకృష్ణ పెళ్ళికాగానే టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పి ఇంటిపైనాలుగు గంటలూ పేకముక్కతో బొద్దు పుచ్చడమే ఈ రసాభాసకి కారణం. పోనుపోను అవి మరింత ముదిరి విడిపోతారు. విజయ అదే ఊళ్లో వేరింటి కాపురం పెడుతుంది.

జయకృష్ణ స్నేహితుడు-మోహనరావు

ప్రసాద్

అతడొక ఫిల్లాసఫీ అధ్యాపకుడు. ఓవర్ డ్రాఫ్టు పేపరేట్. అరుణ బ్యాంకు ఉద్యోగిని. ఇద్దరికీ పెళ్ళవుతుంది. తర్వాత మద్రాసుకు బదిలీ అవుతుంది. అక్కడకు పోయిన తర్వాత మోహన్, జయకృష్ణ కాపురంలోని కల్లోలం గురించి తెలుసుకొని, వారిద్దరినీ తిరిగి కలపాలని నిశ్చయించుకొంటారు. ఈ ప్రయత్నంలో మోహన్‌కి సహకరించిన మరొకజంట- రికా లింగయ్య, వారి పెళ్ళాం శక్తి. పెళ్లయితేనం. పిరికివాడకంతకంటే రక్తి గట్టిచిన వారికి విజయ, జయకృష్ణ

—కొరవ 10వ పేజీలో

'ఫర్నిచర్' ప్రదర్శన
ప్రతిరోజూ సాయంకాలం 5 నుండి రాత్రి 9 వరకు
—వి. సి. బొమ్మదగ్గర—
House Beauty Furniture
A. C. PARK - NELLORE.
హౌస్ బ్యూటీ ఫర్నిచర్
ఎ. సి. పార్కు (ఫోన్: 867) నెల్లూరు.

నెల్లూరు సంగీత నృత్య కళాశాల
నెల్లూరు - 2.
(Recognised by the Government)
కర్ణాటకసంగీతము, గాత్రం, వీణ, వయోలిన్, భరతనాట్యం, మృదంగములలో అనుభవజ్ఞులైన విద్వాంసులచే శిక్షణ ఇవ్వబడుచున్నది.
సీట్లు పరిమితము. జూలై 15 తేది లోపలనే ప్రవేశ దరఖాస్తులు పంపుకొనవలెను.
మూనె ఆదిశేషయ్య, అధ్యక్షులు.
సి. సి. సుబ్బరాయుడు, కరస్పాండెంటు.

GOOD NEWS FOR THE PEOPLE OF NELLORE
SHIRTS AND PANTS STITCHED IN MADRAS
PROMPT & QUICK DELIVERY.
WITH IN 48 HOURS ONLY
AT NO-EXTRA CHARGES.
Latest arrivals in JEANS & JACKETS. SUITINGS, and SHIRTINGS.
—TRY ONCE—
satguru Tailors and Textiles
TRUNK ROAD - NELLORE

సామాన్యుడికో కొత్తబాట

అతడు సామాన్యుడు.

బహుకృత వేషాల విశ్వరూప సందర్శనంలో ఎంతకీ అంతుచిక్కడు.

కోటి ఒరఖాలు తొడుక్కున్న మాన్యుడు, అతడి జీవితం అనేక సమస్యల పుట్ట!

ఎటుచూసినా ఒక్కడుగా దర్శనమిచ్చే ఇతడి సమస్యలు తీర్చేదెట్లా?

1974-79 ఐదో ప్రణాళికపై ఇతడు ప్రత్యేక హక్కుదారు.

ఇందులో రూ. 1500 కోట్ల మూలధనం కేటాయించారు.

ప్రణాళిక రూపురేఖలు ప్రగతికి కొత్తదారులని ప్రభుత్వమువారు గమనించారు.

అందుకే, మధ్యంతర ప్రణాళికకు రూ 3,966 కోట్లు మూలధనంగా కేటాయించారు.

వీటిలో హెచ్చుమొత్తాలు బలహీనవర్గాలకు ప్రత్యేకించారు.

ఆరోగ్య, వైద్య, విద్యాసౌకర్యాలు సరేసరి; నూతన ఉద్యోగావకాశాలు, తదితర ప్రాథమిక సౌకర్యాలు గ్రామాలోను, వాసిలోను మెరుగుపరుస్తున్నారు.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేక కేటాయింపులు చేశారు.

రూ. 13 కోట్ల వ్యయంతో వస్తూత్పత్తి ప్రాతిపదికగా 15000 కు పైగా నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాలు కల్పించారు. వివిధ రంగాలలో వృత్తి శిక్షణాకేంద్రాలు తెరిచారు.

సామాన్యుణ్ణి ప్రణాళికల కొత్తబాటపై నడిపిస్తున్నారు.

డైరెక్టర్ జెనరల్,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

నెం. 55/78_79

